
నేటి దినపత్రిక
# సూర్య
18 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

సోమవారం | 20 జనవరి 2025 | పేజీలు 8

## ప్రతి ఇంట్లో ఆత్మీయత.. ఆప్యాయత



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :**

నెల్లూరు రూరల్ మండలం పరిధిలోని సజ్జాపురం గ్రామంలో 12వ రోజు టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధంరెడ్డి ప్రారంభించారు. అనంతరం సజ్జాపురం గ్రామంలో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ప్రతి ఇంటిలో హారతి ఇచ్చి, నుదుటున మహిళలు తిలకందిద్దారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు, ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగిన గడపగడపకు కార్యక్రమం ప్రతి ఇంటికి వెళ్లి స్థానిక ప్రజలను పలకరించి వారి సమస్యలను టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలుసుకున్నారు. నిత్యం ప్రజల కోసం ప్రజల్లోనే ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కాకర్ల చొరవతో.. గమళ్లపాలెం రోడ్డుకు
## మహర్దశ
### ఎన్నో ఏళ్లుగా సీసీ రోడ్లు లేక ఇబ్బందులు




**జలదంకి, మేజర్‌న్యూస్ :**

జలదంకి పంచాయతీ పరిధిలోని గమళ్లపాలెం జలదంకికి కూతవేటు దూరంలో ఉంది. జలదంకి పంచాయతీకి ఎన్ని నిధులు మంజూరవుతున్నా.. గతంలో ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ గ్రామం గురించి పట్టించుకున్న దాఖలాలు లేవు. చిన్నపాటి వర్షం వస్తే.. గ్రామంలో వీధులన్నీ బురదమయమై

-మిగతా 2లో



### రూ.5 కోట్ల ప్రభుత్వ భూమిపై..
## ఆ పెద్దారెడ్డి డేగ కన్ను
### చోద్యం చూస్తున్న అధికారులు

ఆయన కన్ను పడిందో ఎంతటి భూమైనా హంఫట్.. పార్టీ ఏదైనా ఆ పెద్దారెడ్డిదే హవా. కేవలం ఆయనకు రెడ్డి సంఘం ఒక గొడుగు లాంటిది. అధికార పార్టీలు ఆయనకు రక్షణ కవచం. అధికారాన్ని ఉపయోగించుకోవడంలో ఆయన ఒక నేర్పరి. ఆ సంఘంపైన కానీ.. ఏ పార్టీ అయినా ఆయనకు ఇష్టమేమీ లేదు. కేవలం వాడుకోవడం.. ప్రభుత్వ భూములతో ఆడుకోవడం ఆయనకు అబ్బిన విద్య. అధికారులు పట్టించుకోరు.. భూ కబ్జాలు అడ్డుకోరు.. ఆయన గారి కబ్జాలు కథ ఒకసారి పరిశీలిద్దాం.

**కావలి, మేజర్‌న్యూస్ :**

కావలి పట్టణంలో వేంగయ్యగారిపాలెం బైపాస్‌రోడ్డుకి కూతవేటు దూరంలో సమాజంలో పెద్దమనిషిగా చలామణి అవుతూ.. రెడ్డి సంఘం నాయకుడని చెప్పుకుం టూ.. రూ.5 కోట్లు విలువ చేసే గుంట పోరంబోకు ప్రభుత్వ భూమి ఆక్రమించు కున్నారు. గత ప్రభుత్వ హయాంలో అధికారులతో కుమ్మక్కై తనకున్న 5 ఎకరాల పట్టా భూమిని ప్రైవేటు వ్యక్తులకు అమ్మివేసి తను మాత్రం ప్రభుత్వ భూమిని ఆక్రమించి వాటిలో అనుమతులు లేకుండా బహుళ అంతస్తులు నిర్మిస్తున్నారు. ఎవరైనా అడిగితే.. మాకు ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే, ఆ ప్రభుత్వంలో పెద్ద మనుషులుగా చలామణిమవుతున్న వారే. రాజకీయంలోకి చేరి వారికివారే ఆక్రమించిన భూములకు ఎక్కడా ఆపద రాకుండా రాజకీయ పార్టీ నాయకుల అండదండలతో అధికారులను మంత్రం వేసి మభ్యపెట్టి ఇలాంటి కుంభకోణాలకు పాల్పడుతున్నారు. ప్రజలందరికీ, అధికారులందరికీ తెలిసినప్పటికీ కూడా మౌనంగా

-మిగతా 2లో



కామధేనువు అంటే కార్పొరేషన్‌లో ఉద్యోగం.. జీతంతో పాటు గీతం. పని తక్కువ ఆదాయం ఎక్కువ. పని చేసేవాడికి భారం. చేయనివాడికి చేసుకొన్నంత ఆదాయం. అడిగేవారులేరు.. అడ్డుకొనేవారు కనపడరు.. అధికారి ఎవరో తెలియదు. అటెంటర్ ఎవరో.. అందరూ అధికారులే. అందరూ రాజకీయ మొనగాడులే.. అందుకే ప్రజలంటే అలుసు. వివరాలిలా ఉన్నాయి.

## పని లేదు.. జీతం..గీతం



- సంతకం పెట్టి రూ.లక్షల్లో జీతాలు
- కుళాయి కనెక్షన్లలో చేతివాటం

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

నెల్లూరు నగరపాలక సంస్థలో పని చేస్తున్న చాలా మంది పర్మినెంట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పని బాట లేకుండా కేవలం సంతకాలు పెట్టి నెల నెలా లక్షల్లో జీతాలను తీసుకుంటున్నారు. గతంలో ఫిట్టర్‌గా పనిచేసిన ప్రస్తుత ట్యాప్ ఇన్‌స్పెక్టర్ 7, 8 డివిజన్‌లలో ఆరేళ్ల క్రితం వేసిన కుళాయి కనెక్షన్లను ఇప్పటి వరకు క్రమబద్ధీకరించిన దాఖలాలు లేవు. అయితే ఈ మధ్యకాలంలో నగర వ్యాప్తంగా అక్రమంగా వేసిన కుళాయిలను క్రమబద్ధీకరించాలని నగర పాలక సంస్థ కమిషనర్ ప్రస్తుతం పని చేస్తున్న ఫిట్టర్‌లందరికీ వార్నింగ్ ఇవ్వడంతో కొంత మంది ఫిట్టర్లు గతంలో ట్యాప్ ఇన్‌స్పెక్టర్‌గా ఉన్నప్పుడు వేసిన దొంగ కుళాయిలను ఎలా క్రమబద్ధీకరించాలో అర్థంకాక తలలు పట్టుకుంటున్నారు. ఇదిలా

-మిగతా 2లో

### రంగనాథ స్వామిని దర్శించుకున్న
## వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి
### వైకుంఠ ద్వార దర్శనం చివరిరోజు పల్లకి సేవలో వేమిరెడ్డి



2లో



ఫ్లెమింగో ఫెస్టివల్-2025

# ఉత్సవాలు అదరహో

**తిరుపతి బ్యూరో/తడ, మేజర్‌న్యూస్ :** ఈనెల 18న శనివారం ఫ్లెమింగో ఫెస్టివల్-2025ను సూళ్లూరుపేట నియోజకవర్గంలోని సూళ్లూరుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి ప్రారంభం చేయడం జరిగిందని, సదరు ఫ్లెమింగో ఫెస్టివల్ కార్యక్రమాలలో భాగంగా అటకాని తిప్ప పులికాట్ రక్షితకేంద్రంలో ఫ్లెమింగో పక్షుల వీక్షణ ఏర్పాటు, నేలపట్టు పక్షుల అభయా రణ్యంలో ఫెకాన్ పక్షుల వీక్షణ ఏర్పాటు, బీవీ పాలెంలో బోటింగ్, శ్రీసిటీలో మేధావులతో పర్యాటక అభివృద్ధి, పరిశ్రమల అభివృద్ధి, పర్యావరణ రహిత అంశాలు, పుకాట్ సంరక్షణ తదితర అంశాలపై కాంక్లేవ్ ఏర్పాటు, సూళ్లూరుపేట జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఫ్లెమింగో ఫెస్టివల్ కార్యక్రమాల ప్రారంభ, ముగింపు కార్యక్ర మాలు, పలు శాఖల స్టాల్స్ ఏర్పాటు, పలు స్థానిక తదితర సాంస్కృతిక కార్యక్రమాలు, పలు స్థానిక క్రీడలు ఘనంగా నిర్వహించుట కొరకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టడం జరిగిందని, ప్రతి ఒక్కరూ ఫ్లెమింగో ఫెస్టివల్ 2025 సందర్శన చేసి ఫ్లెమింగో, పెకాన్ వంటి పలు అరుదైన పక్షులను వీక్షించి ప్రకృతిని ఆస్వాదించండి అని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ సూళ్లూరుపేట శాసనసభ్యులు నెలవల విజయశ్రీ సంయుక్తంగా పేర్కొన్నారు. ఆదివారం ఉదయం రెండో రోజు ఫ్లెమింగో ఫెస్టివల్ - 2025 సందర్భంగా బీవీ పాలెం వద్ద ఏర్పాటు చేసిన బోట్ లో ఉత్సాహంగా ఉల్లాసంగా షికారు చేస్తూ ప్రకృతిని ఆస్వాదిస్తున్న యువత, విద్యార్థిని, విద్యార్థులు పలువురు పర్యాటకులు, ప్రజలు. విద్యార్థినీ విద్యార్థులతో కలిసి కలెక్టర్, ఎమ్మెల్యే బోటులో ప్రయాణించి మాట్లాడుతూ.. ఏర్పాట్లపైనా, పలు అంశాలపై వారి ప్రతిస్పందనను అడిగి తెలుసుకున్నారు. ఈ ఫ్లెమింగో ఫెస్టివల్ వారి ప్రాంతంలో జరగడం పట్ల నియోజక వర్గ ప్రజలు చాలా అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. పలువురు పర్యాటకులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజలు వారి అభిప్రాయాలు తెలుపుతూ ఇంత అద్భుతంగా ఈ ఫ్లెమింగో ఫెస్టివల్‌ను ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ప్రజలు హర్షాన్ని ఈ సందర్భంగా వ్యక్తపరుస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేశ్, స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయ శ్రీ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టర్ వివరిస్తూ.. ప్రతి ఒక్కరికి లైఫ్ జాకెట్ ఏర్పాటుతో, గజ ఈతగాళ్లను ఏర్పాటు చేసి, అన్ని రకాల భద్రతా చర్యల నడుమ బోటు షికారు ఏర్పాట్లను చేసి అరుదైన ఫ్లెమింగో పక్షులను వీక్షించేందుకు వచ్చే ప్రజలకు ఉచిత రవాణా సౌకర్యం కృంచామని తెలిపారు. జిల్లా యంత్రాంగానికి పలువురు మనసార కృతజ్ఞతలు తెలిపారు.

అలాగే సందర్శకుల కోసం మెడికల్ క్యాంప్ ఉచిత తాగు నీటి సరఫరా చేశారని, స్టాల్స్ చాలా బాగా పర్యాటక్ను ఆకట్టుకుంటున్నాయని, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు బాగా ఉన్నాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి నాగరాజు, జిల్లా సాంఘిక సంక్షేమ, సాధికార అధికారి చెన్నయ్య, ఫైర్ తదితర అధికారులు ఉన్నారు.



# పని లేదు ! జీతం.. గీతం

*(మొదటి పేజీ తరువాయి)*


ఉండగా.. కుళాయి కనెక్షన్లను క్రమబద్ధీకరించకపోవడంతో కొంత మంది ఫిట్టర్లకు జీతాలు నిలుపుదల చేయడం జరిగింది. గతంలో ఇంచార్జి ఫిట్టర్‌లను పెట్టి అధిక మొత్తంలో ముడుపులు తీసుకొని కుళాయి కనెక్షన్లను ఇచ్చిన సంగతి అందరికీ తెలిసిన విషయమే. ఈ విషయం తెలుసుకుని అప్పటి అధికారులు నామమాత్రంగా ట్యాప్ ఇన్‌స్పెక్టర్‌గా ఉండేటట్లు చేశారు. అప్పటి నుండి ఆయనకు ఒక్క వార్డు కూడా కేటాయించకపోవడంతో కొంత మంది అధికారులను బెదిరించి పబ్బం గడుపుకుంటున్నారు. ఇప్పటికే అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు చాలా మంది పని చేయకుండానే.. మాస్టర్ వేసుకుని నెల నెలా జీతాలు తీసుకుంటున్నారు. కొంత మంది అవుట్ సోర్సింగ్ ఉద్యోగులైతే ప్రజా ప్రతినిధులు ఇళ్లల్లో పనిచేస్తూ నెలనెలా కార్పొరేషన్‌లో జీతాలు తీసుకుంటున్నారు. అయితే ఈ తతంగమంతా అధికారులకు తెలిసినప్పటికీ.. చీమకుట్టినట్లు తమకు ఎందుకులే.. తమ డబ్బులు కాదు కదా, కార్పొరేషన్ డబ్బులే కదా అనుకున్నట్లు వ్యవహరిస్తున్నారు. ఇదిలా ఉంటే కార్పొరేషన్‌లో ఇంజనీరింగ్ విభాగంలోని పని చేస్తున్న ఒక టాప్ ఇన్‌స్పెక్టర్ విధులకు రాకుండానే సంతకాలు పెట్టి ప్రతి నెలా సుమారుగా లక్షకు పైన జీతాలు డ్రా చేస్తున్నాడు. చాలా డివిజన్లో దొంగ కుళాయి కనెక్షన్‌లు ఉన్నాయని అధికారులు గుర్తించారు. ఇకపోతే జీతానికి తగ్గ కనీస పని కూడా చేయకుండానే కార్పొరేషన్‌లో నెల నెలా కొంత మంది ఉద్యోగులు లక్షల్లో జీతాలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా కార్పొరేషన్‌లో కుటుంబ పరిపాలన కొనసాగుతుంది. అక్కడ పని చేస్తున్న ఉద్యోగి సూపరింటెంట్, సీనియర్ అసిస్టెంట్, కీలకమైన పోస్టుల్లో పని చేస్తున్న ఎంత మంది ఉద్యోగులు వారి కుటుంబానికి చెందినవారే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా పని చేయడం వల్ల వారు విధులకు రాకపోయినా నెల నెలా మాత్రం వారికి జీతాలు టెన్షన్‌గా వారి అకౌంట్లో పడిపోతుంటాయి. కార్పొరేషన్‌లో పనిచేస్తున్న ఉన్నత స్థాయి అధికారులు కంటే అవుట్ సోర్సింగ్, కిందిస్థాయి ఉద్యోగులే ఈ కార్యాలయంలో పవర్ ఫుల్‌గా ఉండటం వల్ల అధికారులు వీరు విధులు నిర్వహించకపోయినా.. ప్రతి నెలా జీతాలు బిల్లు మాత్రం పెట్టక తప్పదు.

దీనిపై మంత్రి నారాయణ.. కార్పొరేషన్ జరుగుతున్న తంతును ప్రక్షాళన చేసే విధంగా చర్యలు చేపట్టాలని ప్రయత్నిస్తున్నాడు. అయితే ఆయన చేస్తున్న ప్రయత్నం కొంత మంది ప్రజాప్రతినిధులు కూడా అతనికి సహకరించకపోవడం కొసమెరుపు.

# రూ.5 కోట్ల ప్రభుత్వ భూమిపై.. ఆ పెద్దారెడ్డి డేగ కన్ను !

*(మొదటి పేజీ తరువాయి)*





సర్వే నెం : 413-A2 పూర్తి విస్తీర్ణం : 1.0
సాగుకు పనికి రాని విస్తీర్ణం : 0.0
సాగుకు పనికి వచ్చు విస్తీర్ణం : 1.0
భూమి స్వభావం : పట్టా
శిస్తు (రూ.) : 1.0 భూమి వివరణ : మాగాణి
జల ధారము : చెరువు ఆయకట్టు విస్తీర్ణం : 0.0
ఖాతా నెంబరు : 641
అనుభవదారుని విస్తీర్ణం (ఎకరాలు-సెంట్లు) : 1.0
పట్టాదారు పేరు కూరపాటి ఆదినారాయణరెడ్డి
(తండ్రి/భర్త పేరు) : (పెద వీరారెడ్డి)
అనుభవదారుని పేరు కూరపాటి ఆదినారాయణరెడ్డి
(తండ్రి/భర్త పేరు) : (పెద వీరారెడ్డి)
అనుభవ స్వభావం : గుంట
రిమార్కులు :

ఉండడంలో అంతర్యం ఏమిటి ? అని కావలి నియోజకవర్గ ప్రజల మిలియన్ డాలర్ల ప్రశ్న. కావలి పట్టణంలో ఇలాగే రెడ్డి సంఘం పేరు చెప్పుకొని కావలి చెరువు దగ్గర ఉన్న గిరి జన కాలనీలో రెడ్డి సంఘం నాయకులమని చెప్పుకుంటూ, అక్కడ బహుళ అంతస్తులు ఇదే క్రమంలో కట్టినా.. అధికారులు ఎన్నిసార్లు వాటిని పర్యవేక్షించినప్పటికీ వాటి మీద చర్యలు తీసుకోకపోవడం ఏమిటని ప్రజలు, ప్రజా సంఘాలు ఘోషిస్తున్నాయి. ఏది ఏమైనప్పటికీ కావలి పట్టణంలో, నియోజకవర్గాల్లో ప్రభుత్వ భూములు ఎక్కువగా ఆక్రమించిన వారు సమాజంలో పెద్ద మనుషులుగా చలామణి అవుతున్నవారే. అదే సామాన్య, పేద ప్రజలు వారు ఉండడానికి ఒక నివాసం ఏర్పరచుకుంటే ఉన్నతాధికారులు మాత్రం అఘమేఘాలపై వచ్చి వాటిని తొలగిస్తారు. కానీ బహుళ అంతస్తులు కట్టి రూ.కోట్ల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి సొమ్ము చేసుకొని, సమాజంలో పెద్ద మనుషులుగా చలామణిమవుతున్న వీరిపై చర్యలు ఎందుకు తీసుకోవట్లేదు. ప్రభుత్వ సొమ్మును ఎవరైనా ఆక్రమించినా.. నష్టం కల్పించినా.. వారిపై చర్యలు తీసుకోవాలని ఓ పక్క ప్రభుత్వం అధికారులను ఆదేశిస్తుంటే.. మరోపక్క బడా చోరుదారులు ప్రభుత్వ సొమ్ముని కాజేయాలని ఉద్దేశంతో ఉన్నారు. జిల్లా కలెక్టర్ మీరైనా.. కావలిలో ప్రభుత్వభూమి ఆక్రమిత, అనుమతులు లేని బహుళ అంతస్తులపై ఒకసారి దృష్టిసారించాలని ప్రజలు, ప్రజా సంఘాలు, విపక్షాలు కోరుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూమి ఆక్రమణదారులపై చర్యలు తీసుకుంటారా.. లేదా.. అనేది వేచి చూడాలి.



# కాకర్ల చొరవతో.. గమళ్లపాలెం రోడ్డుకు మహర్దశ

*(మొదటి పేజీ తరువాయి)*

నీటితో నిండి ఇళ్లలో నుంచి బయటకు రాలేని పరిస్థితి. ఎన్నికల సమయంలో మాత్రం రాజకీయ నాయకులు గ్రామానికి వచ్చి, గ్రామాలో రోడ్లు వేయించి అభివృద్ధి చేస్తామంటూ వాగ్దానాలు చేశారే తప్ప.. ఎన్నికలు అయిపోగానే ఇంతవరకు పట్టించుకున్న దాఖలాలు లేవు. ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడ్డారు. అయితే టీడీపీ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గమళ్లపాలెం దుస్థితిపై స్పందించి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.35 లక్షలు నిధులు మంజూరు కావడంతో పనులు జరుగుతున్నాయి. ప్రభుత్వం ఏర్పాటై 6 నెలల వ్యవధిలోనే గ్రామంలో సీసీ రోడ్లు ఏర్పాటు చేయడంపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ గ్రామంలో అభివృద్ధి పనులు చేస్తున్న ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అలాగే మండలంలోని టీడీపీ నాయకులు పులుగుంట మధుమోహన్ రెడ్డి, కూరపాటి మాలకొండ రెడ్డి, ఏగూరి రఘు, పులిగుంట మహేందర్ రెడ్డి, బీజేపీ నాయకులు వడ్డీ శ్రీనాథ్ రెడ్డి, ముడి కిషోర్ రెడ్డి, జనసేన నాయకులు తోట మురళి, నిమ్మలపల్లి రామచైతన్యలకు కూడా గమళ్లపాలెం గ్రామ ప్రజలు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# రంగనాథ స్వామిని దర్శించుకున్న వేమిరెడ్డి

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని నగరంలోని తల్పగిరి రంగనాథస్వామి ఆలయంలో చివరి రోజు విశేష పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి నారాయణ విద్యా సంస్థల జనరల్ మేనేజర్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి పాల్గొని వైకుంఠ ద్వారం నుండి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు, అర్చకులు వేమిరెడ్డికి ఘన స్వాగతం పలికారు. అర్చకస్వాములు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాద వినియోగాలు అందించి వేదాశీర్వచనాలు అందించారు. అనంతరం శోభాయమానంగా జరిగిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీరంగనాథ స్వామి ఉత్సవమూర్తుల పల్లకి సేవలో వేమిరెడ్డి పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఆమడదూరమేగి తిలకించిన తోలుబొమ్మలు


చర్మంతో తయారుచేసిన ఆంజనేయస్వామి బొమ్మ

- దేశ, విదేశాల్లో ప్రదర్శనలు
- ఆదరణ తగ్గిన బమ్మలాటలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పసందైన వినోదం అందించే ఏకైక జానపద కళాప్రదర్శనలు తోలుబొమ్మలాటలు అని అలనాడు విశేషాదరణ పొందిన ఆ ప్రదర్శనలు నేడు ఆదరణ తగ్గి తెరమరుగవుతున్నాయి. నాడు గ్రామసీమల్లో తోలుబొమ్మలాటలు ప్రదర్శిస్తుంటే ఆమడ దూరం వెళ్ళి చూసేవారని చెబుతుంటారు. నేటి సినిమాల స్పీడుకు నాటి కళలు తట్టుకోలేకపోతూ కనుమరుగవుతున్నాయి. ఏనాటికైనా గత వైభవం రాకపోతుందా, ఆదరణ లభించకపోతుందా అన్న ఆశ మాత్రం తోలుబొమ్మలాట కళాకారుల్లోనే కాకుండా రంగస్థలం, వీధిభాగవతాలు తదితరలా కళాకారుల్లో మెండుగా ఉంది. గతంలో ఒంటెద్దుబండ్లు గ్రామాలకు వస్తున్నాయంటే గ్రామాల్లో ఒకటే సంబరం.. వారు ఖచ్చితంగా తోలుబమ్మలాట కళాకారులేనని పిల్లల్లో ఆనందం, పెద్దల్లో అభిలాష.. కళాకారులు గ్రామాల్లో తమదైన శైలి, భాషతో మాట్లాడుతుంటే అదో వింత. ప్రొద్దుగూకితే వారు ప్రదర్శన ఏర్పాటు చేసే చోటకు జనాలు గుంపులుగా చేరుతుంటారు. రాత్రంతా కంటిపై కునుకు లేకుండా ప్రదర్శనలు తిలకిస్తుండేవారు. ఆ వినోదంతో ఉప్పొంగిపోయేవారు. తెల్లగా తెల్లారాక రాత్రంతా కూర్చునేందుకు తెచ్చుకున్న మంచాలను నెత్తినపెట్టుకొని ఇళ్ళకు వెళుతుండేవారు. ఇది నాటి తోలుబమ్మలాటల ప్రదర్శనలకున్న ఆదరణ. ఆ కళాకారులకు లభించే ప్రాధాన్యత. జిలుగువెలుగుల వెండితెరపై వంపుసొంపుల తారల వయ్యారాలతో వేగమైన మత్తెక్కించే పాటలతో ఉద్రిక్తత కల్పించే ఫైటింగ్‌లతో అదునాతన సాంకేతిక జిమ్మిక్కులతో సాగుతున్న నేటి సినిమా(య) వినోదం నేటి ప్రజల్లో ఆదరణగా ఉంది. గ్రామీణ ప్రాంతాల్లోనే కాక దేశవిదేశాల్లో కూడా ప్రదర్శినలిచ్చి విశేషాదరణ పొందిన తోలుబమ్మలు నేడు కనుమరుగైపోగా గగనసీమలో విహరించిన బమ్మలాట కళాకారులు నాడు ప్రధానమంత్రి, రాష్ట్రపతి, ముఖ్యమంత్రులు తదితర ప్రముఖులచేత పురస్కారాలు, ప్రశంశలు అందుకున్న కళాకారులు నేడు పూటగడవడమే కష్టంగా మారి జీవనపోరాటం చేస్తున్నారు. కర్రలతో స్టేజి ఏర్పాటు చేసి ముందువైను పలుచటి తెల్లని పంచెలను తెరగా అమర్చి లోపలినుండి బొమ్మలను ఆతెరకెక్కించి ఆ కళాకారులే వాయిద్యం, మాటలు, గేయాలాపన చేస్తూ రామాయణం, మహాభారతం, మహాభాగవతం ఇత్యాది వృత్తాంతాలను ఘట్టాలుగా కథలుగా ప్రదర్శిస్తుంటే జనాలు ఉద్రూతలూగేవారు. 225 సంవత్సరాల క్రితం మహారాష్ట్రనుండి ఆంధ్రప్రదేశ్‌కు వలసవచ్చారని చెప్పబడుతున్న తోలుబొమ్మలాట కళాకారులు మేక, గొర్రెల చర్మంతో శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, రావణాసురుడు, సీతమ్మ, ఆంజనేయస్వామి, అర్జునుడు ద్రౌపది తదితర అన్ని పాత్రలను చర్మంతో బమ్మలు (విగ్రహాలు) చేసి ప్రదర్శనలకు వినియోగించేవారు. ఆ బొమ్మలను రంగులతో తీర్చిదిద్ది ఆకర్షణీయంగా రూపొందించేవారు. తెరపై బమ్మలు ఉంచి లోపలనుండి వాటిని పాత్రోచితంగా కదిలిస్తూ వారే మాటలు, గేయాలు ఆలపిస్తూ సంగీతం సమకూరుస్తూ అందరినీ


చర్మంతో నిర్మించిన రావణాసురుడు బొమ్మ

అలరింపజేసేవారు. తెలుగుసామెతలు, నుడికారాలు, సంభాషణలు గ్రామీణులను ఆకట్టుకునే మాండలిక విధానంలో ఊరూరా ప్రదర్శనలిస్తుండేవారు. కడప,


చర్మంతో తయారుచేసి తెరపై ప్రదర్శించే బొమ్మలు

అనంతపురం, కాకినాడ, బద్వేలు, చెన్నంపల్లి, నెల్లూరు జిల్లాలోని డి.సి.పల్లి, నువ్వురుపాడు, బోయలచిరువెళ్ళ, లింగంగుంట, మినగల్లు, రేవూరు, శంకరనగరం, తాతిరెడ్డిపల్లి, నబ్బీనగరం, గండువారిపల్లి, ఓబులాయపల్లి, తదితర పట్టణాల్లో, గ్రామాల్లో తోలుబమ్మలాట కళాకారులున్నారు. వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ప్రాచీనకళలుగా తోలుబమ్మలాటల ప్రదర్శనలకు డెన్మార్క్, టోక్యో, హీరోషిమా, ఇస్తాంబుల్, హాంకాంగ్, అమెరికా, రష్యాలతోపాటు ముంబాయి, డిల్లీ, చెన్నై, హైదరాబాదు, విజయవాడ తదితర ప్రాంతాల్లో ప్రదర్శనలిచ్చి అమెరికా అధ్యక్షుడు, భారత ప్రధానమంత్రి, వివిద దేశాల అధ్యక్షులు, ముఖ్యమంత్రులు మర్రిచెన్నారెడ్డి, భవనం వెంకట్రామ్, నందమూరి తారకరామారావు, కోట్ల విజయభాస్కరరెడ్డి, తదితర ప్రముఖులచే ప్రశంశించబడి, సత్కరించబడి పలు పురస్కారాలు కూడా అందుకున్నారు. నేడు వారి కళలకు ఆదరణ గణనీయంగా తగ్గడంతో కూలీనాలీ పనుల ద్వారా జీవనపోరాటం సాగిస్తున్నారు. ఈ కళాకారులు చర్మంతో బమ్మలు ఆకర్షణాయంగా తయారు చేయడం వెన్నతోపెట్టిన విద్యగా ఉంటుంది. డిసిపల్లిలో శతాబ్దంపాటు తోలుబొమ్మలాట కళ విరాజిల్లడంతోపాటు అక్కడ కేంద్రప్రభుత్వం ఆధ్వర్యంలో తోలుబొమ్మల తయారీ కేంద్రం కూడా ఉండేది. ఆదిలో ఒక బమ్మ 50రూపాయలకే తయారయ్యేదని, నేడు వేలరూపాయలకు చేరిందని చెబుతుంటారు. నేడు తమ ప్రదర్శనలు తిలకించేవారే లేరని, తాము వృత్తి కళాకారులుగా కొనసాగుతూ ఇతరత్రా పనులు చేతకకుండా ఉండగా నేడు అనివార్యమై పొట్టకూటికై కూలీపనులు చేసుకుంటున్నామని దయనీయమై తమ గోడును విన్పిస్తున్నారు. ఈ పరిణామాలతో నువ్వురుపాడుకు చెందిన వనపర్తి ఆంజనేయులు, వెంకట్రాద్రి, మినగల్లుకు చెందిన కొమార శ్రీహరి, తదితరులు హార్మోనిస్టులుగా తర్ఫీదు పొంది జీవనం సాగిస్తున్నారు. ఏడేళ్ళ క్రితం ప్రభుత్వ సంక్షేమ పధకాల ప్రచారానికి తోలుబమ్మలాట కళాకారులకు అవకాశమిచ్చారు. ఇపుడా పరిస్థితి లేదు. ప్రభుత్వం దేవాలయాలు, ఆధ్యాత్మికసంస్థల ఆధ్వర్యంలో తమకు ప్రదర్శనకు అవకాశాలివ్వాలని, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ప్రచారాలకు కూడా తమను వినియోగించాలని, తమకు చేయూత ఇవ్వాలని తోలుబొమ్మలాట కళాకారులు కోరుతున్నారు.


చర్మంతో తయారు చేసిన సీతమ్మ బొమ్మ

## ఆత్మకూరు మండలంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఆత్మకూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో శనివారం నిర్వహించబడినది. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ సూచనల మేరకు ప్రతినెల మూడవ శనివారం జరుపవలసిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం ఆత్మకూరు మండలంలో నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్యదర్శులు మరియు సచివాలయ సిబ్బంది స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పారిశుధ్య కార్యక్రమాల గురించి, వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగం గురించి, గ్రామాలను పరిశుభ్ర గ్రామాలుగా అభివృద్ధి చేసుకోవడం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామాలలో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. స్వచ్ఛత గురించిన ప్రతిజ్ఞ నిర్వహించారు. గ్రామాలలో చేపడుతున్న పారిశుధ్య కార్యక్రమాలను పర్యవేక్షించారు. ప్రతినెల మూడవ శనివారం అన్ని కార్యాలయాల పరిధిలలోను,




గ్రామ పరిసరాలలోనూ, ఎస్‌డబ్ల్యూపిసి కేంద్రాల వద్దను స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఎంపీడీవో పి. ఐజాక్ ప్రవీణ్, ఎపిఎమ్ శిరీష, ఈవోఆర్‌డి రాజు తదితరులు బట్టేపాడు, కరటం పాడు, ఆరవీడు తదితర గ్రామపంచాయతీలలో జరిగిన కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## కోళ్ల పందెం స్థావరంపై మెరుపు దాడులు

- 9 మంది పందెం రాయుళ్లు అరెస్ట్
- 2పందెం కోళ్లు, 4140 రూపాయలు నగదు స్వాధీనం
- జలదంకి ఎస్‌ఐ లతీ ఫున్నిసాలి

**జలదంకి, మేజర్‌న్యూస్ :** కోళ్ల పందెం స్థావరంపై జలదంకి ఎస్సై లతీ ఫున్నిసా తన సిబ్బందితో కలిసి మెరుపు దాడులు నిర్వహించారు. చామదల గ్రామ శివారులో సంక్రాంతి పండుగలు అయినా కూడ ఆదివారం కోళ్ల పందాలు ఆడుతున్న స్థావరంపై పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడిలో 9 మంది పందెం రాయుళ్లతో పాటు రెండు పందెం కోళ్ళు,రూ. 4140నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కోళ్ల పందెం, జూదం, బెట్టింగ్ ఆడితే కఠిన చర్యలు తప్పవని జలదంకి ఎస్‌ఐ లతీ ఫున్నిసా తెలిపారు.



## దాడిలో గాయపడిన నాయకుల్ని పరామర్శించిన కాకాణి, మాజీ ఎమ్మెల్యే



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి రూరల్ మండలం కోల్లదిన్నె గ్రామంలో ఒక దేవాలయం వివాద ములు గత కొన్ని సంవత్సరాల నుంచి ఈ వివాదం జరుగుతూ ఉంది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ వివాదం ముదిరి ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడం అలాగే ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్న ఇరువర్గీయులు మరణ రైతు చేసుకోవడం తెలిసిన విషయమే అయితే పోలీసులు ప్రేక్షక పాత్ర మాత్రం వహించగలిగి చేసేది ఏమీ లేక మౌనంగా ఉన్నారు. అయితే వైసిపి నాయకులు గాయపడి చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న వైఎస్ఆర్సిపి నాయకులు కాకాని గోవర్ధన్ రెడ్డి రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆదివారం ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి డాక్టర్ని అడిగి విషయాలు తెలుసుకున్నారు. మెరుగైన అందిం చాలని తెలిపారు. ఆ సంతరం వారు మాట్లాడుతూ, ఎన్డీఏ ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత వైసిపి వర్గీలపై దాడులు పెరిగిపోయాయని ఈ దాడి పై ఎస్పీ, డిఎస్పి లతో మాట్లాడినట్లు వారు తెలిపారు. ఈ దాడులు మరల పునరావృతం అయితే ఎన్డీఏ ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదని, ఇప్పటికే ప్రజలు ఎందుకు ఎన్డీఏ కూటమిని గెలిపించామా.. అనే ఆలోచనతో ఉన్నారని వైసిపి నాయకులు మీద కార్యకర్తల మీద దాడి జరిగితే సహించేది లేదని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహాసభలను జయప్రదం చేయాలి




**బోగోలు, మేజర్‌న్యూస్ :** 27వ సీపీఐ, సీపీఎం పార్టీలు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం సీనియర్ నాయకులు తాళ్లూరి మాల్యాద్రి పేర్కొన్నారు. 27వ సీపీఐ, సీపీఎం రాష్ట్ర మహాసభలో వాల్ పోస్టర్‌ను ఆదివారం బోగోలు సీపీఎం పార్టీ కార్యాలయంలో సీపీఎం, సీనియర్ నాయకులు తాళ్లూరు మాల్యాద్రి, సీపీఎం పార్టీ కావలి ప్రాంతీయ కమిటీ కన్వీనర్ కామ్రేడ్ గద్దం మాల్యాద్రి, సీపీఎం పార్టీ కావలి ప్రాంతీయ కమిటీ నాయకులు తుమ్మల వెంకయ్య, సిఐటీయు నెల్లూరు జిల్లా కమిటీ మెంబర్ చల్ల నరహరి, సీపీఎం మండల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పొట్లూరి శ్రీనివాసులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఫిబ్రవరి 1, 2, 3వ తేదీలలో నెల్లూరులో జరగబోవు 27వ సీపీఐ, సీపీఎం రాష్ట్ర మహాసభలను ప్రజలు జయప్రదం చేయాలని, కావలి, జలదంకి, బోగోలు ప్రాంతీయ కమిటీ విజ్ఞప్తి చేస్తుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్య ప్రజలను ఆదుకోవడంలో విఫలమయ్యాయని, ప్రజల సమస్యలను పరిష్కరించుకునేందుకు సభలను ఏర్పాటు చేసి మన సమస్యలను పోరాడే దిశగా అడుగులు వేసి ముందుకు సాగాలని తెలిపారు. పార్లమెంట్ సాక్షిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు జరిగిన అవమానాన్ని తీవ్రంగా ప్రజలు ఖండిస్తున్నారని, సామాజిక న్యాయం కోసం, నిరుద్యోగ పరిష్కారం కోసం, రైతుల సమస్యల పరిష్కారం కోసం, అధిక ధరల నియంత్రణ కోసం జరిగే ఉద్యమానికి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సీపీఎం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం రాష్ట్ర 27వ మహాసభలు జయప్రదం చేయండి



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) ఆంధ్ర ప్రదేశ్ 27వ రాష్ట్ర మహాసభలు నెల్లూరులో ఫిబ్రవరి 1, 2, 3వ తేదీలలో జరుగుతున్న సందర్భంగా నెల్లూరు సిటీ పరిధిలోని 16 డివిజన్ గుర్రాల మడుగు సంఘంలో ఇంటింటికి తిరిగి ప్రజలను కలిసి మహాసభ ప్రాధాన్యతను వివరించి విరాళాల సేకరణ కార్యక్రమాన్ని సిపిఎం నాయకులు, కార్యకర్తలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.మోహన్ రావు, నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, నగర కార్యవర్గ సభ్యులు కాయలంబు శ్రీనివాసులు పాల్గొని ప్రజలను కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమంలో అత్యంత కీలక పాత్ర పోషించిన, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించిన ఆదర్శ నేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య జన్మించిన సిపిఎం రాష్ట్ర 27వ ఆంధ్రప్రదేశ్ మహాసభలు నిర్వహించడం గర్వకారణమని అన్నారు. మహాసభ ప్రాధాన్యతను వివరిస్తూ ప్రజలను కలుస్తున్న సందర్భంలో ప్రజలందరూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడే సిపిఎం పార్టీ అభివృద్ధి కావాలని, మహాసభల జయప్రదం కోసం ప్రతి ఒక్కరూ తప్పక కృషి చేస్తామని,పాల్గొంటామని అపూర్వమైన ఆదరణ చూపిస్తున్నారని అన్నారు. పేదలు ఇచ్చిన చిన్న చిన్న విరాళాలతోనే మహాసభలు నిర్వహిస్తామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల సమస్యలు పరిష్కరించే ప్రజా ఉద్యమాలు పోరాటాలు, అభివృద్ధిలో ప్రభుత్వాలు అనుసరించే సక్రమమైన విధానాలు కోసం భవిష్యత్ పోరాటాలు రాష్ట్ర మహాసభలలో సింహపురి గడ్డపై రూపకల్పన జరుగుతుందని అన్నారు. సిపిఎం రాజకీయ విధానాన్ని, భవిష్యత్తు ప్రణాళికను సింహపురి వేదికగా ప్రకటించబోతున్నట్టు తెలిపారు. దీనిలో భాగంగా ఫిబ్రవరి 3వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు ఆత్మకూరు బస్టాండ్ సెంటర్ నుండి మహాప్రదర్శన, వీఆర్సీ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు.వేలాదిగా ప్రజలు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 16వ డివిజన్ శాఖ కార్యదర్శులు ఎం ఆనంద్ కుమార్, కె సంపూర్ణమ్మ, కుమార్, రాజా, ఆటో కార్మికులు స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీడీఓ కార్యాలయంలో యోగి వేమన జయంతి




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** యోగి వేమన జయంతి కార్యక్రమాన్ని నెల్లూరు రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పుష్పమాలతో అలంకరించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన గురించిన విషయాలను తెలియజేస్తూ నెల్లూరు రూరల్ మండలం ఎంపీడీవో వి.శైలేంద్ర కుమార్ మాట్లాడారు. సమాజంలోని మూఢత్వాన్ని ఖండిస్తూ సులభశైలిలో ఆయన రాసిన పద్యాలు ఆంధ్ర రాష్ట్రంలో ఎనలేని ఆదరణకు నోచుకున్నవని తెలిపారు. ఎంతో అర్థముతో కూడిన లోతైన భావాలను కూడా అందరికీ అర్థమయ్యేలా స్వచ్ఛ తెలుగులో ఆట వెలదిలో వ్రాయడం వేమనకే సాధ్యమైందని ఈ సందర్భంగా తెలియజేశారు. 14వ శతాబ్దానికి చెందిన గొప్ప ప్రజాకవి, సంఘసంస్కర్త, ఆనాటి సామాజిక విప్లవకారుడుగా గుర్తింపు పొందిన ఆ మహనీయుని స్మరించుకోవడం అందరికీ గర్వకారణమని తెలియజేశారు.

## జనసేన క్యాలెండర్ ఆవిష్కరణ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో రూపొందించిన 2025సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. శ్రీధర్ ఆదేశాలమేరకు అనంతసాగరం మండలం సంజీవనగర్‌లో జనసేన నియోజకవర్గ ప్రచారకార్యదర్శి డి.హజరత్తయ్య, ఉపాధ్యక్షుడు దాడి భానుకిరణ్‌ల ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. నూతనసంవత్సర వివరాలతో సర్వాంగసుందరంగా క్యాలండర్‌ను రూపొందించామని, ఈ నూతన సంవత్సర క్యాటెండర్‌లను జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలకు పంపిణీ చేస్తామని హజరత్తయ్య, భానుకిరణ్‌లు పేర్కొన్నారు. తమ నాయకుడు నలిశెట్టి శ్రీధర్ ఆదేశాలమేరకు క్యాలెండర్లను అందరికీ అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని ఆర్డీవో కార్యాలయం సమీపంలో స్థానిక ఆర్డీవో బి.పావని ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీవో బి.పావని, వారి కార్యాలయ సిబ్బంది, మున్సిపల్ కార్మికులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు. ఆర్డీఓ కార్యాలయం సమీపంలో పేరుకుపోయిన చెత్తను, పిచ్చి మొక్కలను వారు తొలగించి ఆర్డీవో కార్యాలయ పరిసర ప్రాంతాలను శుభ్రపరిచారు. అనంతరం ఆర్డీఓ బి.పావని మాట్లాడుతూ.. పట్టణాలు, గ్రామాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలనే ఉద్దేశంతో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా మొదట తమ కార్యాలయ ప్రాంతాన్ని శుభ్రం చేశామని అలాగే ప్రతి ఒక్కరూ తమ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా వారి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని తెలిపారు. తాను, తమ కార్యాలయ సిబ్బందితోపాటు మున్సిపల్, మెప్మా సిబ్బంది కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని పరిశుభ్రం చేశారని తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కాకాణికి ఘన స్వాగతం



**కావలి, మేజర్‌న్యూస్ :** వైసీపీ స్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి వైసీపీ వర్గీల మీద దాడి విషయమై పరామర్శించేందుకు కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి గృహానికి విచ్చేశారు. కాకాని గోవర్ధన్ రెడ్డిని రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని వైసిపి కావలి నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు ఘనంగా సత్కరించారు. అనంతరం వారి నివాసంలో కొద్ది నిమిషాలు మాట్లాడుకుంటూ, నాయకులు కార్యకర్తలు అందరం కలిసి పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు గట్టిగా కృషి చేయాలని కాకాని తెలిపారు. కావలి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డితో కలిసి కష్టంలోనూ నష్టం లోను ఎల్లవేళలా నాయకులకు కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని భరోసాను కల్పించారు. కూటమి పాలనపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తం అవుతుందని, జిల్లాలో అన్ని సీట్లు రాబోయే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుచుకోవడం తోపాటు మరల తిరిగి జగనన్నను సీఎం చేసుకోవాలంటే అందరూ కలిసి కష్టించి లక్ష్యముతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సౌత్ మోపూర్ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్





**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్ మోపూర్ గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్‌కి ఘన చరిత్ర కలిగి ఉన్న గ్రామం గ్రామ స్థాయిలోనే కాకుండా జిల్లా స్థాయి క్రీడాకారులు కూడా ఈ గ్రామంలో వాణిశ్రీ జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణంలో ఆడినటువంటి అనుభవాలు ఎన్నో ఉన్నాయి అదేవిధంగా సౌత్ మోపూర్ గ్రామంలో 1995 నాటి నుండి గ్రామస్థాయిలో ప్రారంభమై నేటికీ జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌గా పేరు సౌత్ మోపూర్ క్రికెట్ టోర్నమెంట్ గతంలో రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహించబడేవి ఈ సంవత్సరం 30వ సంవత్సరం సౌత్ మోపూర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహణ జరగడం గ్రామ ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రథమ బహుమతిని 30వేల రూపాయలు సౌత్ మోపూర్ యూత్ ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది అదేవిధంగా ద్వితీయ బహుమతులు బొప్పరాజు పోలయ్య వారి సతీమణి ఉమామహేశ్వరి జ్ఞాపకార్థంగా వారి కుమారుడు సురేంద్ర రూ.20వేల రూపాయలు అందించారు. తృతీయ బహుమతి వంగిపూడి చిన్నయ్య జ్ఞాపకార్థం వారి సోదరులు దండు సునీల్, వంగిపూడి రాగయ్య రూ.10వేలు రూపాయలు అందించడం జరిగింది అదేవిధంగా షటిల్ టోర్నమెంట్‌కు ప్రథమ బహుమతిగా ఆలపాక మురళి జ్ఞాపకార్థం గౌడ్స్ యూత్ ఆధ్వర్యంలో రూ.10వేల రూపాయలు అందజేశారు. ద్వితీయ బహుమతిని రూ.5వేల రూపాయలు సౌత్ మోపూర్ యూత్ ఆధ్వర్యంలో అందించడం జరిగింది ఈ టోర్నమెంట్‌కు 11 రోజులు మైక్ నిర్వహణ బాలాజీ శివశంకర్ జ్ఞాపకార్థం వారి సోదరులు అంకయ్య, భాస్కర్ అందజేశారు. అనంతరం ఈ టోర్నమెంట్లో ప్రతి మ్యాచ్‌కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అంబటి హరికృష్ణ జ్ఞాపకార్థం వారి సోదరులు నరేష్, సురేష్ అందించారు. ఈ టోర్నమెంట్‌కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ సిరీస్ బద్దిపూడి బాబు అందజేశారు. ఈ కార్యక్రమం సౌత్ మోపూర్ సీనియర్ క్రీడాకారుల మధ్య, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు యువకులపై ప్రశంసించారు. భవిష్యత్తులో ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేయాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

# గొప్ప తత్వవేత్త, ప్రజా కవి యోగివేమన

## జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా యోగి వేమన జయంతి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** సరళమైన పద్యాల ద్వారా వ్యవహారిక తెలుగు భాషలో జీవిత సత్యాలను తెలిపిన గొప్ప తత్వవేత్త, ప్రజాకవి యోగివేమన అని జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కరరావు అన్నారు. ఆదివారం యోగివేమన జయంతి సందర్భంగా జిల్లా కలెక్టరేట్లో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన యోగివేమన చిత్రపటానికి డిఆర్ఓ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతసాగరం మండలం చిలకలమర్రి జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు నిహారిక, సాయి భార్గవి, శంకర్ వేమన పద్యాలను వీనుల విందుగా ఆలపించారు. సత్యం, ధర్మం సమానత్వం, మానవతా విలువలపై ప్రత్యేక దృష్టి పెట్టి, సామాజిక సమస్యలను తమ పద్యాల ద్వారా ఎలుగెత్తి చాటిన గొప్పకవి యోగి వేమన అని డిఆర్ఓ అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో విజయ్ కుమార్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన భవనంలోకి న్యాయవాదుల లైబ్రరీ

**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు న్యాయవాద సంఘానికి చెందిన విలువైన లైబ్రరీని నూతన జిల్లా కోర్టు భవనాల్లోని నూతన బార్ అసోసియేషన్ హాల్లోకి మార్చినారు. న్యాయస్థానాలకు ఇటీవల ఇచ్చిన సంక్రాంతి సెలవులలో నెల్లూరు బార్ అసోసియేషన్ లైబ్రరీ సెక్రెటరీ స్వర్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. లైబ్రరీ సెక్రెటరీ హయాంలో న్యాయవాదుల నూతన డిజిటల్ గ్రంథాలయం కూడా నూతన నెల్లూరు బార్ అసోసియేషన్‌లో ఏర్పాటు చేయడం విశేషం. లైబ్రరీ నిర్వహణలో న్యాయవాదులకు పూర్తి సహకారం అందిస్తున్న కార్యదర్శి స్వర్ణ ప్రసాద్‌ను పలువురు న్యాయవాదులు అభినందించారు.

# ఘనంగా యోగి వేమన జయంతి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం యోగి వేమన జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పుష్పమాలతో అలంకరించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన గురించిన విషయాలను తెలియజేస్తూ ఎంపీడీవో పి.ఐజాక్ ప్రవీణ్ మరియు కార్యాలయ పరిపాలనాధికారి శ్రీనివాసరావు మాట్లాడారు. సమాజంలోని మూఢత్వాన్ని ఖండిస్తూ సులభశైలిలో ఆయన రాసిన పద్యాలు ఆంధ్ర రాష్ట్రంలో ఎనలేని ఆదరణకు నోచుకున్నవని తెలిపారు. ఎంతో అర్థముతో కూడిన లోతైన భావాలను కూడా అందరికీ అర్థమయ్యేలా స్వచ్ఛ తెలుగులో ఆట వెలదిలో వ్రాయడం వేమన గారికే సాధ్యమైందని ఈ సందర్భంగా తెలియజేశారు. 14వ శతాబ్దానికి చెందిన గొప్ప ప్రజాకవి, సంఘసంస్కర్త, ఆనాటి సామాజిక విప్లవకారుడు గా గుర్తింపు పొందిన ఆ మహనీయుని స్మరించుకోవడం అందరికీ గర్వకారణమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది, పంచాయతి కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# బంగారంతో ఉడాయింపు

## ▸ కేసు నమోదు చేసిన సీఐ కోటేశ్వరరావు

**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** ఒక వ్యాపారి వద్ద నమ్మకంగా పనిచేస్తూ అవకాశం దొరకగానే బంగారంతో ఉడాయించాడో ప్రబుద్ధుడు. స్థానిక తిప్పరాజు వారి వీధికి చెందిన ప జీవివన్ కుమార్ జైన్ బంగారం వ్యాపారి. కొత్తూరు టైలర్స్ కాలనీకి చెందిన ఇంతియాజ్ పవన్ కుమార్ వద్ద బంగారం కడ్డీలు తీసుకుని ఆభరణాలు తయారుచేసి ఇస్తుంటాడు. ఈ క్రమంలో ఈనెల రెండవ తేదీ పవన్ కుమార్ ఆభరణాలు తయారుచేసి ఇచ్చేందుకు 550 గ్రాముల బంగారంను ఇంతియాజ్ కు అందించాడు. ఈ బంగారం తీసుకుని ఇంతియాజ్ పరారయ్యాడు. దీంతో పవన్ కుమార్ చిన్న బజార్ పోలీసులను ఆశ్రయించగా సీఐ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# రంగనాథ స్వామిని దర్శించుకున్న టీడీపీ నేత

## వైకుంఠ ద్వార దర్శనం చివరి రోజు పల్లకి సేవలో పాల్గొన్న వేమిరెడ్డి

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని నగరంలోని శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి ఆలయంలో చివరి రోజు విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నారాయణ విద్యా సంస్థల జనరల్ మేనేజర్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి పాల్గొని వైకుంఠ ద్వారం నుండి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు అర్చకులు వేమి రెడ్డికి ఘన స్వాగతం పలికారు. అర్చక స్వాములు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాద వినియోగాలు అందించి వేదాశీర్వచనాలు అందించినారు. అనంతరం శోభాయమానంగా జరిగిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి ఉత్సవమూర్తుల పల్లకి సేవలో వేమిరెడ్డి పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు అర్చకులు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలు పట్టించుకోని పాలకులు



సోమశిల రోడ్డు సెంటర్‌లో పడిగాపులున్న ప్రయాణీకులు

**బస్‌షెల్టర్లులేక అవస్థలు**
**ఎందుకీ నిర్లక్ష్యం.. ఎప్పటికి పరిష్కారం..**

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రయాణీకులు బస్‌షెల్టర్లు లేక ఇబ్బందిపడు తుండగా వాటిని చిన్నసమస్యలుగా భావిస్తున్నారా, ఇలాంటి చిన్న సమస్యలను తాము పట్టింకోవాల్సిన అవసరమా అని బావిస్తున్నారా, పాలకులు ఎలాభావిస్తున్నారో కానీ జనాల ఇబ్బందులు మాత్రం తీవ్రంగా ఉంటున్నాయి. ఆత్మకూరు పట్టణంలో, పరిసరాల్లో పాలకుల నిర్లక్ష్యం, అధికారుల అలసత్వంతో ప్రమాణీకులు బస్సుల కోసం వేచిఉండేందుకు షెల్టర్లు లేక ఎండలో, వానలో నానా అవస్థలు పడుతున్నారు. అనాదిగా ఈసమస్యల గురించి పత్రికలు ఘోషిస్తున్నా ప్రజలుగీపెడుతున్నా ఎవరూ చెవికెక్కించుకోవడం లేదు. ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ వైద్యశాల ఎదుట, సోమశిల రోడ్డు సెంటర్‌లో, ఆంధ్రా ఇంజనీరింగ్‌కాలేజి వద్ద, ఏఎస్‌పేట క్రాస్ రోడ్డువద్ద ప్రయాణీకులు, రోగుల బంధువులు బస్సుల కోసం మండుటెండల్లో మలమలమాడుతూ వానల్లో తడుస్తూ తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. అనివార్యమై వారంతా బస్సులకోసం వేచి ఉంటూ అవస్థలు పడుతున్నారు. సోమశిల రోడ్డు సెంటర్‌లో అనంతసాగరం, సోమశిల, అప్పారావుపాళెం, మహిమలూరు, కలువాయి తదితర ప్రాంతాలకు వెళ్ళే ప్రయాణకులు అక్కడ దుకాణాల పంచన బస్సులు, ఆటోల కోసం వేచి ఉంటూ ఇబ్బందిపడుతున్నారు. జిల్లా ప్రభుత్వ వైద్యశాల వద్ద నిత్యం వచ్చే రోగులు, వారి బంధువులు హాస్పిటల్ ఎదుట షెల్టరు లేక అవస్థలు పడుతున్నారు. ఈ సమస్యల పట్ల ఎవరుకూడా కనికరించడం లేదని వాపోతున్నారు. రెవిన్యూ డివిజన్‌కేంద్రం, నియోజకవర్గ కేంద్రం, మున్సిపల్ కేంద్రం అయిన ఆత్మకూరు పట్టణంలో నిత్యం వేలాదిమంది ప్రయాణీకులు రాకపోకలు సాగిస్తుంటారు. మున్సిపల్ బస్టాండు వద్ద గతంలో ఒక షెల్టరు ఉండగా నాలుగేళ్ళ క్రితం దాన్ని అధికారులు తొలగించగా నాటినుండి ఎవరెంతగా మొరపెట్టుకుంటున్నా నిర్మించే పరిస్థితి లేకపోగా ఏడాదిన్నరక్రితం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి తమ సోదరుడు దివంగత మంత్రి గౌతంరెడ్డిపేరుతో ఉన్న ఎంజిఆర్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వంత నిధులతో బస్టాండును నిర్మించారు. ఆత్మకూరు-నెల్లూరుపాళెం మార్గంలో ప్రభుత్వ జిల్లా వైద్యశాల ఎదుట ప్రయాణీకుల అవస్థలు వర్ణనాతీతంగా ఉంటున్నాయి. అక్కడి ప్రయాణీకుల అవస్థలు గమనించిన ఆనం వెంకట రమణమ్మ ట్రస్ట్‌వారు ఒక చిన్నపాటి షెల్టరు నిర్మించగా కొంతమేరకు సౌకర్యంగా ఉంటుండగా ఆసమీప రియల్టర్లు దాన్ని తొలగించారు. ఇక అధికారులపరంగా నిర్మించాలని పదేపదే వేడుకుంటున్నా ఏమాత్రం చెవికెక్కించుకోవడం లేదు, దాంతో హాస్పిటల్‌కు వచ్చిపోయే రోగులు, వారి బంధువుల బస్సులు, ఆటోలకోసం రోడ్డు అంచున ఎండలో, వానలో వేచి ఉంటూ తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారు. నిత్యం ఈమార్గాన వెళ్ళే అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రయాణీకుల అవస్థలు చూస్తూనే ఉంటున్నా ఏమాత్రం స్పందించడంలేదని సర్వత్రా విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా వైద్యశాల, సోమశిల రోడ్డుసెంటర్, ఆంధ్రా ఇంజనీరింగ్ కాలేజి, నాగులపాడురోడ్డు సెంటర్, ఏఎస్‌పేట క్రాస్‌రోడ్డు సెంటర్‌లలో బస్‌షెల్టర్ల నిర్మాణాలకు చర్యలు తీసుకోవాలని సర్వత్రా కోరుతున్నారు. ప్రజలచేత ఎన్నుకోబడిన పాలకులు కూడా ఇలాంటి ప్రజాసమస్యల పట్ల స్పందించడంలేదని కూడా పలువురు ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గమనిస్తారేమో చూడాల్సి ఉంది.



జిల్లావైద్యశాల ఎదుట మండుటెండలో వేచి ఉన్న ప్రయాణీకులు

## ఫ్లెమింగో ఫెస్టివల్‌లో పాల్గొన్న ఓజిలి తేదేపా నేతలు

**ఓజిలి, మేజర్‌న్యూస్ :** ఫ్లెమింగో ఫెస్టివల్‌లో సూళ్లూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవలవిజయశ్రీ తో కలిసి ఓజిలి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గుజ్జులపూడి విజయ్ కుమార్ నాయుడు, తిరుపతి పార్లమెంట్ బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవలవిజయశ్రీని మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందన్నారు. సూళ్లూరుపేట లో అతి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఫ్లెమింగో ఫెస్టివల్ కార్యక్రమంలో సులూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవలవిజయశ్రీ తో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఈ కార్యక్రమాన్ని ఉత్సాహంగా ఉల్లాసంగా ప్రకృతిని ఆస్వాదిస్తున్న యువత, విద్యార్థిని, విద్యార్థులు పలువురు పర్యాటకులు, ప్రజలు. విద్యార్థినీ విద్యార్థులతో కలిసి పాల్గొనడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. వారి వెంట తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కోటేశ్వరరావు యాదవ్, ఓజిలి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ ట్రస్టులకు వర్ధమాన్ జైన్ రూ.6 కోట్లు విరాళం



**తిరుమల, మేజర్‌న్యూస్ :** తిరుమల ఆలయంలోని రంగనాయకుల మండపంలో ఆయన ఎస్వీబీసీ కోసం రూ.5 కోట్లు, ఎస్వీ గోసంరక్షణ ట్రస్ట్ కోసం రూ. కోటి విలువైన డిడిలను టిటిడి అదనపు ఈవో వెంకయ్య చౌదరికి అందజేశారు. టిటిడి ట్రస్టులకు గతంలో దాత అనేక మార్లు విరాళంగా అందజేశారు.

# అభివృద్ధికి నోచుకోని ఆత్మకూరు చేనేత కార్మికులు

**మౌళికవసతులు కరువు**

**అధునాతన మగ్గాల యోచన మృగ్యం**



ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని వీవర్స్ కాలనీలో మగ్గంపై నేతనేస్తున్న మహిళా కార్మికురాలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** దశాబ్దాలు గడిచిపోతున్నా, ప్రభుత్వాలు మారుతున్నా ఆత్మకూరు ప్రాంతంలో చేనేత కార్మికుల తలరాతలు మాత్రం మారడం లేదని పలువురు కార్మికులు ఆవేదనతో చెబుతున్నారు. ప్రభుత్వం మగ్గాలున్నవారికి ఏదో ఆర్థిక తాత్కాలిక సాయమందిస్తున్నారే తప్ప తమ వృత్తిని అభివృద్ధి పరిచేలా నేటి ఆధునాతన విధానంలో చేనేత సాగించేలా మరమగ్గాలను సమకూర్చే యోచనే ఏ ప్రభుత్వం చేయడం లేదని వారు వాపోతున్నారు. ఆత్మకూరు తాలూకాల ఆత్మకూరు, సంగం, పొంగూరు, పోలిరెడ్డిపల్లి, యర్రబల్లి, సంగం, హసనాపురం, ఏఎస్‌పేట, గండువారిపల్లి, కావలియడవల్లి, జమ్మవరం, దూబగుంట, జువ్వలగుంటపల్లి, చందలూరుపాడు తదితర గ్రామాల్లో చేనేత కార్మికులు ఉన్నారు. అయితే అయితే గతంలోలాగా వారు చేనేత వృత్తి సాగిస్తే గిట్టుబాటు ధర లబించడం లేదు. దాంతో చాలామంది వృత్తికి దూరమవుతున్నారు, కాని ఇతర వృత్తుల్లో సాగలేక చాలామంది ఇబ్బందిపడుతున్నారు. వారిలో మగ్గాలున్నవారికి ప్రభుత్వం తాత్కాలిక ఆర్థిక సాయమందించినా ఫలితం లేదని, శాశ్వత ప్రాతిపదికన తాము వృత్తిని సాగించాలంటే తమకు కొంత శిక్షణనిచ్చి ఆధునిక మరమగ్గాలను ప్రభుత్వం సమకూర్చితే తాము వృత్తిద్వారా జీవనోపాధి పొందగలమని, గతంంలోలాగా బ్రతుకు సాగించగలమని చెబుతున్నారు. 1975వరకు తమ చేనేత వృత్తి బాగుండేదని, అనంతరం క్రమీణా గిట్టుబాటు కాని పరిస్థితి ఏర్పడిరదని, తమకు బ్యాంకుల ద్వారా రుణసౌకర్యం కూడా కల్పించలేదని ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని వీవర్స్‌కాలనీ వాసులు చెబుతున్నారు. చేనేత వస్త్రాలకు డిమాండ్ పెరిగినా ఆ గిరాకికి తగ్గట్లుగా తాము అధునాతనరీతిలో నేతనేసే పరిస్థితి లేదని, నాటుమగ్గాలపై సాధ్యం కావడం లేదని చెబుతున్నారు. ఆత్మకూరు వీవర్స్‌కాలనీలో పాతికేళ్ళ క్రితం 50కుటుంబాల వాఇరం ప్రభ్వుం అప్పట్లో మంజూరుచేసిన చిన్నపాటి గృహాలు నిర్మించుకున్నామని, కుటుంబాల సంఖ్య 70కుపెరిగినా ప్రభుత్వం నుండి తగిన ఆదరణ లబించలేదని, తమకు పాఠశాల లేదని, అంతర్గత రహదారులు, సైడుకాలువలు లేవని, కాలనీలో ఆక్రమణలు పెరిగిపోయాయయని, తమ వృత్తి గిట్టిబాటు కాక కొందరు వలసవెళ్ళారని చెబుతున్నారు. మగ్గాలున్న వారికి ప్రభుత్వం 24వేల రూపాయలవంతున సాయమందించిందని, కానీ శాశ్వత ప్రతిపదికన మరమగ్గాలు మంజూరు చేయాల్సిన అవసరం అనివార్యమని వారు పేర్కొన్నారు. గతంలో నెల్లూరుపాళెం పంచాయతీలో ఉన్న తమ ఓట్లు మాత్రం ఆత్మకూరు పంచాయతీలో ఉండడంతో అభివృద్ధికి నోచుకోలేదని, అయితే మున్సిపల్ పరిధిలో చేర్చినా తగిన మౌళికవసతులు కల్పించడం లేదని, గృహాలకు మరమ్మత్తులు లేదా కొత్తగా ఇళ్ళు మంజూరుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంత్కెనా ఉందని వారు చెబుతున్నారు. తమ కాలనీనుండి రోడ్డు వెంబడి చిన్నారులు ఆత్మకూరు పట్టణంలోకి బడికి వెళ్ళడం ఇబ్బందికరంగా ఉందని, తమ కాలనీలోనే ఒక స్కూలు ఏర్పాటుచేయాలన్న తమ కోరిక కంఠశోషగానే మిగిలిందని వారు పేర్కొన్నారు. పవర్‌లూమ్స్ (విద్యుత్ మగ్గాలు) మంజూరుకు అనేక దఫాలు విన్నపాలు చేసినా ఎవరూ పట్టించుకోలేదని కూడా వారు ఆవేదనతో చెబుతున్నారు. పాతికేళ్ళకు ముందు నిర్మించిన చిన్నపాటి కాలనీ గృహాలు శిథిలం కాగా వాటి మరమ్మత్తులకు సాయమందించాలని ప్రభుత్వాలకు విన్నపాలు చేసినా ఫలితం లేకపోయిందని వారు చెబుతున్నారు. తమ చేతివృత్తికి ఆధునికత కల్పిస్తే తమ జీవనశైలి మారుతుందని, తగిన ఉపాధి లభిస్తుందని వారు చెబుతున్నారు. పాతికేళ్ళక్రితం ఇచ్చిన గృహాల స్థానే కొత్తగా పక్కాగృహాలు మంజూరు చేయాలని కూడా వారు కోరుతున్నారు. పవర్‌మగ్గాలపై నేతనేసే శిక్షణా కార్యక్రమం తమ కాలనీలోనే ఏర్పాటు చేసి శిక్షణానంతరం సబ్సిడితో పవర్‌లూమ్స్‌ను మంజూరు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. నెల్లూరు, వెంకటగిరిలాగా ఆత్మకూరు ప్రాంతంలో కూడా చేనేత వృత్తిని అభివృద్ధిచేసి తాము జీవనోపాధిపొందేలా ప్రభుత్వం పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. మరి ఎలా స్పందిస్తారో చూడాల్సి ఉంది.

# పెట్టుబడిదారుల కబంధహస్తాల్లో దేశప్రజల జీవవ్యవస్థ

**సీపీఎం రాష్ట్రనేత వి.రామ్‌గోపాల్**



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** దేశ ప్రజల జీవ వ్యవస్థ పెట్టుబడిదారుల కబంధహస్తాల్లో ఉందని, దాంతో దేశ ఆర్థికవ్యవస్థ, జీవనవ్యవస్థలు గాడితప్పాయని రాష్ట్ర సీపీఎం కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ వి.రాంభూపాల్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రమైన నెల్లూరులో ఫిబ్రవరి 1, 2, 3వ తేదీల్లో సీపీఎం రాష్ట్ర 29వ మహాసభలు జరుగనున్న నేపద్యంలో అందుకు అనుబంధంగా ఆదివారం ఆత్మకూరులోని నేతాజీక్లబ్‌లో ప్రత్యేక సదస్సు నిర్వహించారు. 'పెట్టుబడి-ప్రజాస్వామ్యం' అనే అంశంపై ఈ సదస్సు నిర్వహించగా రాష్ట్ర సీపీఎం నాయకుడు వి.రాంభూపాల్ పాల్గొని ప్రసంగించారు. దేశంలో పెట్టుబడి వ్యవస్థ ప్రజాస్వామ్యంపై ప్రభావం చూపుతుందనే విషయమై ఆయన సుదీర్ఘంగా వివరించారు. ప్రజాస్వామ్యంలో ప్రజాజీవనం ప్రస్తుతం పెట్టుబడిదారుల కబంధహస్తాల్లో కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. దాంతో ప్రజా జీవనవ్యవస్థ గాడి తప్పిందన్నారు. పెట్టుబడిదారులు దేశాన్ని శాసించేస్తితికి వచ్చారన్నారు. దాంతో దేశ ఆర్థికపరిస్థితిపై కూడా వారి ప్రభావం చూపుతుందని, ప్రభుత్వాలు ఇప్పటికైనా మేల్కొని పెట్టుబడి వ్యవస్థపై దృష్టి సారించకుంటే దేశానికి పెనుప్రమాదం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి కె.డేవిడ్‌రాజు, జిల్లా కౌలు రైతుల సంఘం నాయకుడు జి.లక్ష్మీపతి, జిల్లా సెక్రటేరియట్ సభ్యులు మూలి వెంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు అన్వర్‌బాషా, ఆత్మకూరు మండల రైతుసంఘం ప్రధానకార్యదర్శి లక్కు కృష్ణ ప్రసాద్, సిఐటియు మండల కార్యదర్శి కొండమూరి హజరత్తయ్య, డివైఎఫ్ఐ నాయకుడు వాగాల శ్రీహరి, సీపీఎం నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# పమిడిపాడు గిరిజనులకు గూడు లభించేనా..



తాటాకు పూరి గుడిసెల్లో నివాసాలు ఉంటున్న గిరిజనులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం పమిడిపాడు వద్ద తాటాకు గుడిసెల నివాసాలకే పరిమితమైన గిరిజనులు (యానాదులు) రెంటికీచెడ్డరేవళ్లుగా మారామని తీవ్ర ఆవేదనతో చెబుతున్నారు. ఆ గిరిజనుల గుడిసెలవద్ద మేజర్‌న్యూస్ ప్రతినిధి పరిశీలించి అక్కడి మహిళలను పలకరిస్తే వారి గోడు అత్యంత దయనీయంగా ఉంది. అనాదిగా పమిడిపాడు గ్రామం వెలుపల ఆత్మకూరు-వింజమూరు మార్గంలో రోడ్డు అంచున ఎగుడుదిగుడు వంకలప్రక్కన తాటాకు గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తూ కూలీనాలీపనులతో జీవనం సాగిస్తుండేవారు. వారంతా తాటాకు గుడిసెల వాసాలకే పరిమితమా అని పదేపదే మేజర్‌న్యూస్ ప్రచురించి అధికారుల దృష్టికి తెచ్చిన విషయం పాఠకులకు విదితమే. అయితే వారు నివాసాలుండే ప్రాంతం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోనిదని, అక్కడ పేదలకు గృహ నిర్మాణాలకు లేఅవుట్ల ఏర్పాటు చేశారు. ఏడాది క్రితం ఆ గిరిజనులకు కూడా స్థలాలు ఇస్తామని, ఇళ్ళు నిర్మిస్తామని, అందరికీ ఒకే చోట స్థలాలు కేటాయిస్తామని చెప్పి ఆగుడిసెలను తరలించాలని అధికారులు సూచించారు. తామంతా ఒక అంచున గుడిసెలు ఏర్పాటు చేసుకొని నివాసాలుంటున్నామని, తమకు లేఅవుట్‌లో ఒక్కచోట కాకుండా అక్కడక్కడా స్థలాలు ఇచ్చారని, ఇళ్ళు తమనే నిర్మించుకోమంటూ మంజూరు చేశారని, తాము నిరుపేదలమైనందున ముందుగా వ్యయం చేసే పరిస్థితి లేక మౌనందాల్చామని పేర్కొన్నారు. అయితే తాము ప్రస్తుతం గుడిసెలు వేసుకున్న చోట ప్రక్కన గతంలో వర్మికంపోస్ట్‌యార్డ్ నిర్మించి నిరుపయోగంగా ఉండగా దాన్ని ప్రారంభించాలని, గుడిసెలను తొలగించాలంటూ ఎవరో అధికారులు వచ్చి హుకుం జారీచేసి వెళ్ళారని వివరించారు. ఇప్పట్లో తాము ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ళు నిర్మించుకోలేక, ప్రస్తుతం ఉన్న గుడిసెల్లో కూడా ఉండే పరిస్థితి లేక దిగాలు చెంది ఉన్నామని వారు తమ హృదయవిదారకమైన తమ గోడును వెళ్ళబుచ్చారు. అధికారులు వారి పరిస్థితిని గమనించి ఏదేని ప్రత్యామ్నాయం చూపుతారేమో చూడాల్సి ఉంది.

సూర్య

విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డిపాళెం, సంగం, కొడవలూరు, వెంకటాచలం,మనుబోలు, అల్లూరు, దగదర్తి, వింజమూరు దుత్తలూరు. నెల్లూరు పట్టణంలో దర్గామిట్ట, స్టోన్‌హౌస్‌పేట, వేదాయపాళెం, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం

మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సివిడి ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

9000118811, 9963827227

## విజేతలకు బహుమతుల ప్రదానం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని వెంగళరావునగర్ గ్రామంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ముత్యాలపాటి అబ్దుల్ ఖాదర్ జ్ఞాపకార్థం నిర్వహించిన మెగా క్రికెట్ పోటీల్లో విజేతలకు ఆదివారం నిర్వాహకుడు హనీఫ్ బహుమతులు ప్రధానం చేశారు. ఈ పోటీల్లో వెంగళరావునగర్ జట్టు ప్రథమ, ఉదయగిరి మెకానికల్ రాయల్ జట్టు ద్వితీయ స్థానాల్లో నిలిచాయి. వారికి నిర్వాహకులు వరుసగా రూ.30 వేలు, రూ.20 వేల చొప్పున నగదు బహుమతి, ట్రోఫీలను అందజేశారు. అలాగే ఆటలో ప్రతిభ చూపిన క్రీడాకారులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు అబ్దుల్, మహ్మద్ ఖాజా, గ్రామపెద్దలు షేక్ రియాజ్, షరీఫ్, గుంటుపల్లి బాదర్ బాషా, ముస్తఫా, గౌస్మహిద్దీన్, భాష తదితరులు పాల్గొన్నారు.

## ఐటా నూతన కార్యవర్గం ఎంపిక

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక జమాతే ఇస్లామీ హింద్ కార్యాలయంలో ఆల్ ఇండియా ఐడల్ టీచర్స్ అసోసియేషన్(ఐటా) ఉదయగిరి నియోజకవర్గ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఫయాజ్, లియాఖత్ అలీ, ఉపాధ్యక్షులుగా రఫీ, ఖలీల్, జాయింట్ కార్యదర్శులుగా నాయబరసూల్, మసూద్, మదరసా కార్యదర్శిగా సయ్యద్ అఫ్రోజ్, కోశాధికారిగా నస్రుల్లా. గౌరవాధ్యక్షులుగా ఇస్మాయిల్ సాహెబ్, ముఖ్య సలహాదారునిగా ఎస్.మున్నాలను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఎన్నికల పరిశీలకులుగా ఐటా మాజీ రాష్ట్ర అధ్యకుడు అబ్దుల్ రజాక్, మాజీ జాతీయ కార్యదర్శి షాకీమ్ హుస్సేన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## వివాహకార్యక్రమంలో వైసీపీ నేతలు డాక్టర్ చిల్లూరు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని తూర్పుముస్లింవీధిలో వైసీపీ కార్యకర్త జమ్మ సోదరుడు అన్వర్ వివాహకార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు. వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, ఇతర వైసిపి నాయకులు పాల్గొని వరుడు అన్వర్‌ను ఆశీర్వదించి అభినందనలు తెలిపారు. వారి తల్లిదండ్రులకు కూడా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసిపి అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, నాయకులు కోర్సిపాటి కిషోర్‌రెడ్డి, ఆంధ్రా సుబ్బారెడ్డి, లెక్కల జైపాల్‌రెడ్డి, పులిమి వెంకటరమేష్‌రెడ్డి, పాలేటి వెంగళరెడ్డి,పలువురు కార్యకర్తలు, జమ్మ ఆత్మీయమిత్రులు చీర్లహరిబాబు, తాటిబోయిన సురేష్, శ్రీను, రవీంద్ర, సందీప్, సింహాయాదవ్, బోలా సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు. వారంతా వరుడు అన్వర్‌ను ఆశీర్వదించారు.



## యోగివేమనకు ఘన నివాళులు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం యోగివేమన జయంతిని పురస్కరించుకొని ఉద్యోగులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. తమ రచనల ద్వారా సమాజాన్ని చైతన్యపర్చిన అభ్యుదయవాది. ప్రజాకవి, సంఘసంస్కర్త యోగివేమనని పలువురు వక్తలు కొ నియాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసరాజు, సీనియర్ అసిస్టెంట్ ఖాజావాజ్, డీఈవో ఇమ్రాన్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ షరీఫ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.